# వైపరీత్యం

ఏ పుట్టలో ఏపాముందో ఎవరూ చెప్పలేరు. ఇరుగు పొరుగు మగవారిని అన్నయ్య అని వరస కలపడం పైకి ప్రమాద రహితంగా కనిపించినా, అంత అర్థంటుగా అనుమానం కలగకుండా వరస కలపడంలో ఓ రహస్యం వుండవచ్చు.

జైరాజ్

29-6-77

మాటా మాటా వచ్చి వారిరువురి మధ్య భేదాభిప్రాయం కలిగింది.

ఔనంటే కాదనుకొంటూ కొంత సేపు వాదులాట సాగింది.

ఎంతసేపైనా చివరికి ఏకాభిప్రాయం కుదరలేదు.

"ఏమోనమ్మా, నీది విశాల హృదయం మరి!" అంటూ వ్యంగ్యంగా మూతి విరిచి ముగింపు సూచించింది సుబ్బులక్ష్మి.

"నీది సంకుచిత మనస్తత్వమని నేను మాట వరసకైనా అనలేదమ్మోయ్" సూటిగా సమాధాన మిచ్చింది సుందరమ్మ.

"అన్నా,అనక పోయినా అన్నట్టేగా? రెట్టించింది సుబ్బులక్ష్మి.

"అంటే ఆ పాపం నాది. అనక పోతేనో?" ప్రశ్నించింది సుందరమ్మ.

"ఆ పాపమూ నాదే. అసలు తప్పంతా నాదేలే" అంటూ తన భాగంలోకి విసవి సొలికదని వెళ్ళింది సుబ్బులక్ష్మి.

* * *

అసలు వాళ్ళిద్దరూ కలిసి ఆ సినిమా చూడ్డం జరిగిన పొరపాటు.

చూశారుపో., కాని దాని మీద వ్యాఖ్యకు దిగడం వాళ్ళిద్దరూ చేసిన పొరపాటు.

అందులో కథా, కథానాయకుడి ప్రవర్తనా ఒకరికి నచ్చి ఒకరికి నచ్చక పోవడం ఎవరి పొరపాటో అర్థంగాదు.

ఈ ఇరువురిలో ఏ ఒక్కరూ ఆ తగాదైన హీరోగారికి విసనక్కర గాదు.

" ఆ పరిస్థితిలో ఎవడైనా అనుమానించడమే సహజం. అందుకు తగ్గట్టు అతడి నటన అద్భుతం" అని సమర్థించింది సుబ్బులక్ష్మి.

" అనుమానించడమే సంకుచితత్వం. నటనకేం? ఆ వెనుక నిజానిజాలు తెలుసుకున్నాక— హాలా!, నన్ను మన్నించు, అంటూ దేభ్యం ముఖం కూడా అద్భుతంగానే పెట్టాడు. దాందేముంది." అని వెటకారం చేసింది సుందరమ్మ.

"మాంతి అలా వేరొకడితో రాసుకు పూసుకు తిరగొచ్చా?" ఖండించింది సుబ్బులక్ష్మి.

"రాసుక లేదనీ పూసుకోలేదనీ కొసకు తెలిసి రాలేదా?" ప్రశ్నకు ప్రశ్నతోనే సమాధాన మిచ్చింది సుందరమ్మ.

అలా ప్రారంభమై కొనసాగి కొనసాగి ఇలా ముగిసింది.

* * *

సుబ్బులక్ష్మిది తూర్పు.
సుందరమ్మది పడమట.

తూర్పు పడమర ఎలా కలిశాయా అని ఎవరైనా విస్మెర పోవచ్చుగాని, తూర్పుకు చెందిన ఆమె పడమటకు చెందిన ఈమె కలిశారంటే ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. వారి భర్తలు ఉద్యోగరీత్యా అలా అలా జరుక్కుంటూ వచ్చి ఆ ఊరు చేరారు. అద్దెవంతా భరించగం ఆర్థిక స్తోమతలేక ఆ ఇంట్లో అర్ధభాగం చాలు సరిపెట్టుకుంటూ మని వేరొక వాటాలో చేరారు. ఒక్క నాడే గాదు, కాస్త వెనకాముందుగా.

వెనకొచ్చిన సుందరమ్మను చూసి ఆశ్చర్య పోయింది సుబ్బులక్ష్మి.

"చందనపు బొమ్మ!" అనుకోక తప్పలేదు.

అదే అనుభూతితో "పుత్తడి బొమ్మ" అనుకుంది సుందరమ్మ సుబ్బులక్ష్మిని చూసి.

అందంలో ఆ ఇద్దరిలో ఎవరుఎక్కువ ఎవరు తక్కువో బేరీజువేసి చూడాలంటే ధర్మకాటా కూడా కంగు తినాల్సిందే. చెరొకర్ని చెరొక సిబ్బిలో వేస్తే కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అని రూనిరాగం తీయగండేమో గాని ముల్లు మాత్రం ఎటూ కదలదు.

ఎవరిముందు ఎవరు తీసికట్టో ఎవరూ చెప్పలేరు.

* * *



# "పాట"కు పారాణి దిద్దిన "ఆర్ట్ అవార్డ్స్" ప్రదానోత్సవం

★

భాషా భేదంలేని ఎల్లలు లేని అందరినీ ఒకే విధంగా కట్టించేది సంగీతం. మానవుని హృదయసీమలో ఆనంద కేదారాలను వికసింప జేసే రసవాహినీ సముజ్జ్వల తరంగం సంగీతం. సంగీత మయమైన హృదయాలకు, సంగీత సుధా స్రవంతిలో జలకాలాడే వారికి ఎటు చూసినా వెన్నెల. ఆదే ఇటీవల హైదరాబాదు పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీ హాలులో జరిగిన ఆర్ట్ అవార్డ్స్ 76 కార్యక్రమం చూసినప్పుడు అనిపించింది. అనిపించడమేకాదు—వెన్నెల పందిట్లో "పాట" కు పారాణి దిద్దినట్లు తోచింది.

వికసించిన పూలవనాల సౌరభాలు ఒక పక్క విందు చేస్తూంటే, రంగుల హరివిల్లులా పబ్లిక్ గార్డెన్స్ కలకల లాడుతూంటే తెలుగు, హిందీ పాటల వీరణాలకు పారాణి అద్దే కార్యక్రమం ప్రారంభం అయింది. నిజంగా ఇది కవితకు పచ్చ తోరణం కట్టిన వేళ. రసజ్ఞుల విజయోత్సాహ అల్లిన వేళ.

జంట నగరాల ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మంత్రి శ్రీ కె. బి. నరసప్ప అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ ప్రయాగ నరసింహ శాస్త్రి, ఉమాశాస్త్రి ప్రార్థనతో సభ ప్రారంభం అయింది.

1976 సంవత్సరంలో హిందీ, తెలుగు చిత్రాలలో వచ్చిన ఉత్తమమైన పాటకు అవార్డు ప్రదానం జరిగింది,

కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రమణమూర్తి స్వాగతం పలుకుతూ చిత్ర విజయానికి మూలమైన పాటల రచయితలను, సంగీత సారథులను, అటువంటి బంగారానికి విలువ కట్టే నిర్మాతల దర్శకులను ఎన్నిక చేసి ప్రోత్సహించే సదాశయంతో ఈ సంస్థ స్థాపన జరిగిందనీ, ఇకముందు మరింతగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలను కొంటున్నామనీ పేర్కొన్నారు.

ఇరాన్ కాన్సల్ జనరల్ బహుమతి ప్రదానం చేశారు.

'తూర్పు పడమర' చిత్రంలో ప్రముఖ తెలుగు కవి డాక్టర్ సి. నారాయణ రెడ్డి రచించిన "శివరంజని" పాటకు, హిందీలో 'కభీ కభీ' చిత్రంలోని 'కభీకభీ' పాట రచయిత శ్రీ సాహిర్‌కు అవార్డులు లభించాయి. 'శివరంజనిని' జనరంజకం చేసిన గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఆ పాటకు సరిగమలు పేర్చిన శ్రీ రమేష్ నాయుడుకు, దర్శకుడు శ్రీ దాసరికి, నిర్మాత శ్రీ రాఘవకు అవార్డులు సమర్పించారు.

అలాగే హిందీలో కభీకభీ పాట పాడి భారత దేశంలోని సంగీత ప్రియులకు విందు చేసిన స్వర్గీయ ముఖేష్‌కు ఇచ్చిన అవార్డును ఆయన కుమారుడు శ్రీ నితిన్ ముఖేష్‌కు అందజేశారు.

అవార్డు విజేతలలో ఒకరైన ప్రఖ్యాత కథానికారచయిత శ్రీ డి. వెంకట్రామయ్య బహుమతుల నిర్ణయంలో తాము అనుసరించిన తీరును వివరించారు.

స్వర్గీయ ఘంటసాల తైలవర్ణ చిత్రాన్ని శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. శ్రీ బి. వి. రామారావు శాలువాతో సత్కరించారు.

డాక్టర్ నారాయణ రెడ్డి తనకు జరిగిన సత్కారానికి సమాధానం చెబుతూ ఈ సన్మానం తనకు కాదని "పాట"లకు జరిగినట్లుగా భావిస్తున్నామనీ అన్నారు.

ఆఖరున శ్రీ బాలసుబ్రహ్మణ్యం శ్రీ నితిన్ ముఖేష్ సంగీతపు విందులు చేసి ఆహూతులయిన కళా ప్రియులను ఆనంద పరిచారు.

ఒక్క మాటలో చెప్పాలంటే ఒక సంస్థ తలపెట్టి సంపేవ ఇటువంటి మహత్తర కార్యాన్ని శ్రీ రమణమూర్తి వంటి యువకుడు మిత్రులతో కలిసి నిర్మాణాత్మకంగా చేసి పలుగురి మన్నన లూ పొందడం అభినందనీయం.

అవార్డ్ మెమెంటోలకు రూప కల్పన చేసిన అభ్యుదయ చిత్రకారుడు శ్రీచంద్ర అభినంధనీయుడు.

—ఎల్లోరా

---

ఇరుగూ పొరుగూ అన్నాక ఏ వండంటే ఏదండి లనుకోక తప్పదు.

అనుకున్నాక "మీ వారు? అంటే "మీవారెవరు?" అని అడక్కోక తప్పదు.

ఏవూరు? ఏ వాడ? అంటూ కాస్త కథా కమామీషూ అడిగి తెలుసుకున్నాక కాస్త చనువు అధికం కాక తప్పదు. చనువు వరస కలపకా తప్పదు.

అదేమి చిత్రమోగాని అక్కా చెల్లెళ్ళ వరసమాత్రం ఎవ్వరూ ఎక్కడా కలుపుకోరు.

"వదినా" అంటే "వదినా" అని పిలుచు కున్నారు సుబ్బలక్ష్మి, సుందరమ్మ.

ఆ వరస పెట్టని కోట! (అవిభ్రమ)

వారుటా, ఫలానాటా అని ఆడవాళ్ళు చెప్పాక మగ వాళ్ళు మొదట్లో హాల్లో అని పలకరించుకొని ఒకర్నొకరు పరిచయం చేసుకున్నారు.

వరసలు కలిశాక "హల్లో బావా శేఖర్" అనే వాడు రామం.

"ఏమోయ్ రామం" అనే వాడు శేఖర్. ఎంతైనా నాలుగు నెల్ల పెంద్రటుక లుండడంచేత తానే పెద్దవాణ్ణనే అభిప్రాయంతో అయితే అది బాల నేరవు. ఇద్దరి వయసూ సుమారుగా ఒక్కటే.

శేఖరం సుందరమ్మ మొగుడు.

* * *

"సఖ్యం సప్తపదీనం" అన్నారు పెద్దలు, ఏడడుగులేం కర్మ ఏకంగా రోజుకి నో. కి. మీ. దూరం కలిసే వెళ్ళి అక్కడ విడిపోతారు ఎవరాఫీసుకి వాళ్ళు రామం, శేఖర్‌లు.

ఇందమ్మా అంటే అందమ్మా అనుకొంటూ సుందరమ్మ, సుబ్బలక్ష్మిల స్నేహమూ పెరిగింది.

కలివిడిగా వుండే వాళ్ళు.

కలిసి సినిమాలకెళ్ళే వాళ్ళు.

రెండు జంటలూ కలసి వెళ్ళేదాక వచ్చింది.

ఐదు వేళ్ళు ఒక్కలాగుండ వంటారు. నలుగురివీ నాలుగు రకాల మనస్తత్వాలు.

సుందరమ్మకు అరమరికల్లేవు. చొరవ జాస్తి "అన్నాయ్" అని పిలుస్తుంది రామాన్ని. అన్నయ్యే అనిభావించే విశాల హృదయం.

రామం సహృదయుడు. అన్నాయ్ అని పిలిచే సుందరమ్మను చెల్లాయ్ అని పిలిచే వాడు. ఆకర్షణీయమైన సుందరమ్మను అదిలో అదోరకంగా చూసినా, అన్నాయ్ అని ఆమె పిలిచాక చెల్లెలిగా అపేక్ష చూపించ గలిగిన ఆత్మ నిగ్రహం గలవాడు.

శేఖరం అదోరకం. అంటే దుష్టుడని గాదు. ఏమాటంటే ఏంతంటూ వస్తుందో ననుకునే అనుమానం మనిషి. అంటే ధీరుడని గాదు. "ఏ వండి లక్ష్మిగారూ" అని సంబోధించేవాడు సుబ్బలక్ష్మిని. "అదేమి టన్నయ్యగారూ, అమన్నదేమిటీ" అని సుబ్బలక్ష్మి అభ్యంతరం తెలిపినా—"అదేమిటండీ., నాకలా ఇష్టం. తప్పా?" అనే వాడు. తూచి తూచి మాట్లాడే బాపతే గాని అనవసరంగా మాటల్లోకి దిగడు. అంతర్యం లోతు అనిపించేలా వుంటాడు.

సుబ్బలక్ష్మి చొరవిస్తే చొరవగా మాట్లాడే మనిషి—"ఏం పగా చెల్లాయ్ అని ఆయనా పిలవగూడదూ!" అని ఆశించే మనస్తత్వం. పిలిస్తే బాగుణ్ణు అనుకునేది. ఆయనలా గనక అను అన్నయ్యగారూ అంటోంది. లేకుంటే ఎంచగ్గా అన్నాయ్ అని తానూ పిలిచేది. మనస్తత్వం అలావున్నా తనకా అవకాశం లభ్యం కానందుకో, ఎందుకో సుందరమ్మ—రామంల చనువుకు ఒకింత ఈర్ష్య పడేది. ఎప్పుడన్నా సుందరమ్మ రామాన్ని గేలి చేస్తే "ఎంత అన్నయ్యయితే మాత్రం?" అని బయట బడేది.

"పోవోయ్., మా చెల్లాయ్, మా యిష్టం" అని రామం నవ్వేవాడు.

"అప్పోసి, తలదన్ని పుట్టినట్టు" అనేది సుబ్బలక్ష్మి.

'నీ కెందుకమ్మా అంత ఉడుకు?" అని పకాపక నవ్వేది సుందరమ్మ.

'ఉడుకా!? ఊప్పమా!?" అని మనసులోనే తెలియని కోపం అణచుకునేది సుబ్బలక్ష్మి.

"శృతి మించడం లేదు గదా? " అనుకునేది. "ఛి, ఛి తప్పు" అనుకొని సరి పెట్టుకునేది.

చంద్రునిలో మచ్చలా సుబ్బలక్ష్మిలో ఏదో గుర్తింపుకు రాని అనుమానం.

చేదుకట్టు తెగితే కూరంతటికీ చేటు అనే విషయం మాంసాహారు లందరికీ తెలిసిన విషయం.

ఆ నాడు సినిమా చూసేటప్పుడు అలాటి పనే జరిగింది.

కథానాయకుడికి ఒక నేస్తం. అతగాడితో కథానాయకి అన్నవరస కలుపుకుంటుంది. ప్రేమికుల దోస్తీ కంటే అన్నా చెళ్ళెళ్ళ దోస్తీ హెచ్చు మోతాదులో వుంటుంది. ఒక సీనులో అన్నగారి పాపిట వంకరని చెల్లెలు తీర్చి దిద్దుతుంది. ఆ హీరోగారి ముఖం కాస్త వివర్ణమవుతుంది.


"అరే., సుందరమ్మ ఒకసారిలాగే...' గుర్తు కొస్తుంది. సుబ్బలక్ష్మికి—

"ఏమిటో! అన్నయ్య గారప్పుడు ఎక్కడ వున్నారుగా? ఆయన అసలేమీ ఎట్టిం మాట్లాడరేమే!?' ఆశ్చర్య పోయింది. ఏమోనమ్మా., లోలోపలే ముసుకున్నావో ఏమో! నిజమే., అనకే అపోలాగు పించింది సుమా?" సినిమా చూడ్డం మానేసింది సుబ్బలక్ష్మి.

ఇంతలో మరోసీను—

ఆ అన్నయ్యగారు రతి చెల్లిగారి కాల్లో ముల్లు తీస్తున్నాడు. గోటి కందకపోతే ఏకంగా పళ్ళు పెట్టేస్తు న్నాడు.

"అబ్బ, ఛీ" అనుకుంది సుబ్బు లక్ష్మి.





మనస్సుకు నచ్చిన సువాసనలు వెదజల్లు
ఎలైట్ రోచాస్ ప్రైవేటు లిమిటెడ్
మద్రాసు 600 034
CROWN/MR/198

హీరోగారు 'ఛీ' అన్నాడు తెరమీద

"జానుగదూ? సుందరమ్మకి కాలు మడతబడితే అప్పుడీయన ఐయోడెక్స్ మర్దనా చేయలేదూ? అప్పుడన్నయ్య గారు లేరనుకో.. అయితే తను లేదూ! ? నిజమేమన్నా? తాను పట్టించుకోలేదు గాని ఇదే సందు అదేసందని గామోసు అరగంటకుపైగా అదే పనిగా రుద్దేశారు. ఏమో బాబూ. ఏమిటో!"

చేతికట్టు తెగింది. మనసు వికలమైంది.

సినిమా ముగిసింది.

చివరి కాఅన్నయ్య ఎప్పుడో చిన్నప్పుడు తప్పిపోయిన అన్నయేనని బుజావయ్యాక ఏదో ముగింపు శుభం అన్నారు.

"దానిమాటకేం గాని, అది సినిమా., ఇది జీవితం—దీని మాటేమిటి?" అనుకున్నది సుబ్బులక్ష్మి.

* * *

డొంక తిరుగుడుగా సినిమా మీది వ్యాఖ్యానంలో సుబ్బులక్ష్మి అడిగిన ఒక ప్రశ్నకు.

"అయితే నన్నూ, అన్నయ్యనూ మావారలాగే అనుమానిస్తున్నారా?" అనడిగింది సుందరమ్మ.

"అని నే నన్నానా? అయినా ఎవరికి తెలుసు?" అన్నది సుబ్బులక్ష్మి.

"కాని నీవో?" అన్నది సుందరమ్మ.

"ఏమో ఏపుట్టలో ఏ పాముందో?" అన్నది సుబ్బులక్ష్మి.

గతుక్కుమన్నది సుందరమ్మ.

"నీ పుట్టలో ఏ పాముంది వదినా?" అనడిగింది.

"మాటకు మాట తెగులుగాని, సినిమా సంగతి చెప్పు" వదినా! అని మాట మార్చింది సుబ్బులక్ష్మి.

వ్యాఖ్యానం కొనసాగింది.

వినవినా వెళ్ళి పోతున్న సుబ్బులక్ష్మిని చూస్తూ "ఏం మనుషులో బాబూ" అనుకుంది సుందరమ్మ.

ఆ నాడు ఇంటికి వచ్చిన మగవాళ్ళిద్దరూ ఏదో జరిగిందని పరిస్థితులను బట్టి గ్రహించారు.

"ఏం జరిగిం"దని అడిగాడు రామం. శేఖర్ ఇదీ జరిగిన విషయం అని చెప్పలేక పోయాడు. సుబ్బులక్ష్మిని "ఏం జరిగిందని అడిగాడు శేఖర్? ఏం జరిగిందని చెప్పాలో అర్థంగాలేదు సుందరమ్మకు.

"ఏదో జరిగినట్టుందోయ్" అన్నాడు శేఖర్ ఆఫీసుకు వెళ్ళేటప్పుడు.

"జాను బావా, సంగతేమిటట?" అన్నాడు రామం.

"ఆవిడ చెప్పేనా?"

"ఈ విడా చెప్పలేదు"

"అయితే మీ చెల్లాయిని నీ వడుగు. నేను మా చెల్లాయిని అడుగుతాను. అప్పుడు బైట పడతారు" అన్నాడు శేఖర్. వ్యవహారాన్ని మర్నాటికి వాయిదా వేశారు.

మర్నాడు శేఖర్ ఎన్నడూలేనిది సుబ్బులక్ష్మితో పెరట్లో బావిదగ్గర మంతనాలాడ్డం గమనించిన సుందరమ్మ ఆశ్చర్య పోయింది. ఏమిటబ్బా సంగతని కొని ఒక చెవి నటు పారేసింది.

"మీ ఆవిడ చూస్తే కొంపలంటుకుంటాయి. తర్వాత ఇప్పుడు గాదా? అంటున్న సుందరమ్మ మాటలు విన బడ్డాయి.

నీపుట్టలో వున్నది ఈ పామా? అని ఆశ్చర్య పోయింది సుందరమ్మ.

"ఏమిటి చెల్లాయ్, ఏ మిటటా? ఏమిటో మీ యిద్దరి మధ్యా జరిగి నట్టుంది?" అంటూ వచ్చిన రామాన్ని చూసి కళ్ళనీళ్ళు నింపుకుంది సుందరమ్మ.

"ఏమీలేదులే., ఎవరి మధ్యా ఏమీ జరగలేదనే అనుకుందాం?" అనిసుంద రమ్మ అంటుండగా శేఖర్ వచ్చాడు.

"ఏమండీ వేరే ఇల్లు చూడండి అన్నది సుందరమ్మ.

"ఎందుకు? ఇప్పుడేం జరిగింది". అడిగాడు శేఖర్.

"ఏం జరిగిందో ఏమిటో ఇప్పుడెవ్వరూ అడగాల్సిన పనిలేదు. చెప్పాల్సిన పనిలేదు. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలుసు?" అన్న సుబ్బులక్ష్మికి వినిపించేలా గట్టిగా చెప్పింది సుందరమ్మ.

* * *

సుందరమ్మ శేఖర్లు ఇల్లు మారి పోతే వీధిలో చిన్న దుమారం రేగింది.

అది సుబ్బులక్ష్మి చెవులను సోకింది.

—పర్యవసానం, తనమీద నిందా? అని ఆశ్చర్య పోయిన సుబ్బులక్ష్మి కూడా భర్తను ఒత్తిడి చేసి ఇల్లు మారింది

సుందరమ్మ, సుబ్బులక్ష్మి ఆ వీధి మారినా వారి మీద ఆ వీధిలో అపవాదు మిగిలి పోయింది.

మరలా అలాగటా అని కొందరు; కాదట ఇలాగటా అని కొందరూ., ఆ తరవాత కాదు ఇద్దరూనటా అంటూ ఓ కథ మిగిలిపోయింది.

అనుమానం కలగాలేగాని నిత్య జీవితంలో అనుమానం తొలగించడానికి బాసటగా ఏ మలుపూ దొరకదు. అపవాదు రావాలేగాని దాన్ని తుడిచి వేయడానికి ప్రపంచం సినిమా తెరకాదు.

సంకు చిచిత్వం ఓడింది లేదు. విశాల హృదయం గెలిచింది లేదు. ★